# అమెరికా అతిథి

బి. కృష్ణవేణి

తలుపు తెరుచుకుని హాల్లోకి అడుగుపెట్టింది సుమ. వాతావరణం కొత్తగా వుంది. తండ్రి విశ్వేశ్వరరావు పడక్కుర్చీలో వాలి ఏదో ఆలోచిస్తున్నారు. నాయనమ్మ రుక్మిణమ్మ చాపమీదా, తల్లి అరుంధతి కిటికీ పక్కనే స్టూలు మీదా కూర్చుని వున్నారు.

రాకూడని టైంలోగానీ వచ్చిందా? గోడ గడియారం వంక చూసింది. కరెక్టే. కాలేజీ నుంచి వచ్చినప్పుడు ఇలాంటి దృశ్యం ఇంతదాకా తారసపడలేదు. ఎవరి లోకంలో వాళ్ళున్నారు. సాయంత్రం టీవీలో వచ్చే స్పోర్ట్స్ హైలెట్స్‌ని చూస్తూ కనిపించే తమ్ముడు రఘు కూడా మంచంమీద ఒకటే పొర్లుతున్నాడు.

''ఏంటీ? ఏమైంది? అంతా ఇలా వున్నారేంటి?'' ఉత్కంఠని తట్టుకోలేక ఆత్రంగా అడిగింది సుమ పుస్తకాల్ని మంచంమీద పడేస్తూ.

''అక్కా! మనింటికి ఎవరొస్తున్నారో చెప్పుకో'' అన్నాడు రఘు సస్పెన్స్‌ని పెంచుతూ.

'ఎవరు? ఎవరై వుంటారు? కొద్ది క్షణాల్లోనే స్ఫురించింది. జన్ను మామ అమెరికా నుంచి వస్తున్నట్లు కొంతకాలంగా ఇంట్లో విన్పిస్తోంది. జన్ను మామ గురించి ఆ కుటుంబంలో ఎంతో గొప్పగా చెప్పుకుంటారు.

పక్కా శాకాహారి అయిన
ఆయన మాంసం లేనిదే ముద్ద నోట్లో
పెట్టుకోలేని స్థితికి వచ్చాడు. ఒకప్పుడు గాయ
త్రిని పఠించందే మంచినీళ్ళయినా ముట్టనివాడు
ఇప్పుడు దాని వూసే ఎత్తడంలేదు. రాత్రికి రాత్రే
అమెరికన్‌లాగా మారిపోయాడు అలవాట్లలో.
అట్లాంటి ఆయన కొడుకు హరి (పూర్తి పేరు
హరిప్రసాద్) తన అమెరికా పెళ్లాంతో
వస్తున్నాడు.

ఆయన అసలు పేరు వంకాయల జనార్దన్. నాన్నకి స్వయానా మేనత్త కొడుకు. జన్ను మామ, నాన్నా చిన్నతనంలో కలసి ఆడుకున్నారు. కలసి చెట్లెక్కారు. చదువు పూర్తయిన కొద్దికాలంలోనే జన్ను మామ జేబులో కేవలం ఆరే డాలర్లతో స్టేట్స్‌కి వెళ్లిపోతే నాన్న ఆర్టీసీలో చేరాడు.

'ఇవాళ కనుక వాడు తలచుకుంటే మన టౌన్‌నే దత్తత తీసుకోగలడు' అని గర్వంగా చెబుతాడు నాన్న. జన్ను మామకి చాలా కార్లు వున్నాయి. గ్యారేజీ కూడా పట్టదంట. పెద్ద స్విమ్మింగ్‌పూల్ కూడా ఉన్నదంట ఆయనింట్లో. ఏళ్ళు గడిచేకొద్దీ ఆ కుటుంబానికీ, తమకీ మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. మామ గురించిన సమాచారం ఎప్పుడోగానీ తెలీడంలేదు. ఐనా తాము మాత్రం రాత్రి భోజనాలయ్యాక జన్ను మామ కుటుంబం గురించి తరచూ మాట్లాడుకుంటూనే వున్నారు.

''జన్ను మామ వస్తున్నాడన్నమాట ఐతే'' అపనమ్మకంగానే అడిగింది సుమ.

''ఆ... పప్పులో కాలేసావ్. వస్తున్నది జన్ను మామ కాదు, ఆయన కొడుకూ, అమెరికా కోడలూ వస్తున్నారు'' సరిచేసాడు రఘు.

ఇది మరింత ఉత్తేజాన్నిచ్చే వార్త. జన్ను మామ అమెరికా దేశీయతని బాగా వంట పట్టించుకున్నాడన్నమాట. అమెరికన్లకి జనార్దన్ అనే పేరుని ఉచ్చరించడం కష్టంగా ఉండడంతో తన పేరుని ఆయన వి. జె. ధన్‌గా మార్చుకున్నారు.

పక్కా శాకాహారి అయిన ఆయన మాంసం లేనిదే ముద్ద నోట్లో పెట్టుకోలేని స్థితికి వచ్చాడు. ఒకప్పుడు గాయత్రిని పఠించందే మంచినీళ్ళయినా ముట్టనివాడు ఇప్పుడు దాని వూసే ఎత్తడంలేదు. రాత్రికి రాత్రే అమెరికన్‌లాగా మారిపోయాడు అలవాట్లలో. అట్లాంటి ఆయన కొడుకు హరి (పూర్తి పేరు హరిప్రసాద్) తన అమెరికా పెళ్లాంతో వస్తున్నాడు.

తాను వస్తున్నట్లు హరి రాసిన ఉత్తరాన్ని సుమ నాలుగైదుసార్లు చదివింది.

''మేం ఓ నెలరోజులు వుండేందుకు వస్తున్నాం. భారతదేశంలోని అందాల్ని చూడాలనీ, మీతో ఆనందానుభూతులు పొందాలనీ తాపత్రయంగా ఉంది. మీ అందర్నీ ప్రత్యేకించి రుక్మిణమ్మ అమ్మమ్మనీ, విశ్వేశ్వరరావు మామయ్యనీ చూడాలని నా భార్య పమేలా తెగ ఆసక్తి చూపుతోంది. మీ గురించి నాన్న చాలా చాలా సంగతులు చెప్పాడు. మేం అక్కడికి వచ్చాక మరెన్నో సంగతులు.''

'జన్ను కొడుకు... అదీ అమెరికా పెళ్లాంతో వస్తున్నాడు'' రుక్మిణమ్మ గొంతులో ఓ విధమైన నిరసన ధ్వనించింది. మళ్లీ తనే ''ఆ మాంసం ముక్కలు తినేదానికి బదులుగా నా మనవరాలు సుమని చేసుకునుంటే ఎంత బావుండేది'' అంది సుమ వంక చూస్తూ.

రుక్మిణమ్మ వంక ఛురచుర చూసింది సుమ.

''ఏంటమ్మా! నోటికేది వస్తే అదనేస్తావు. జన్ను నా చిన్ననాటి స్నేహితుడు. వాడి కొడుకూ, కోడలికీ ఈ యాత్ర ఓ మంచి అనుభూతిని ఇవ్వడానికి నేను చేయగలిగినదంతా చేస్తాను'' విశ్వేశ్వరరావు గట్టిగా చెప్పాడు.

తర్వాత కొద్దిరోజులు హరి రాకే అతి ముఖ్యమైన సంగతైంది ఆ ఇంట్లో. యుద్ధ ప్రాతిపదికన అతడి రాకకి సన్నాహాలు సాగాయి. తోటని శుభ్రం చేసారు. లాన్‌లో పెరిగిన పచ్చికని నీట్‌గా చదును



చేశారు.

ఇంటిముందు వేపు గోడకి పెయింటింగ్ వేయించారు.

అమెరికన్ ఫుడ్ తయారీ వంటల పుస్తకం తెచ్చింది అరుంధతి. పక్కింటి నిర్మల సాయంతో అందులోని వంటకాలని చేయడానికి కుస్తీలు పడుతోంది.

"వంటతో మాత్రమే పనయిపోయినట్లు కాదు. మనం తినేప్పుడు సౌండ్ వస్తుంది. అది అమెరికావాళ్లకి అసహ్యం కలిగించవచ్చు. అందుకని మనం తినే పద్ధతి మార్చుకోవాలి. మనం స్పూన్లు, ఫోర్కులతో తినడం ఎందుకు ప్రాక్టీస్ చేయకూడదు?'' రఘు సూచనకి అందరూ తలలూపారు.

విశ్వేశ్వర్రావయితే "చాలా మంచి ఆలోచన. రేపెప్పుడైనా మనం అమెరికాకో, మరో దేశానికో వెళ్లాల్సి వచ్చినప్పుడు ఈ అలవాటు ఉపయోగపడుతుంది కూడా'' అన్నాడు.

డైనింగ్ టేబుల్‌ని అలంకరించడానికి అరుంధతి



## బిచ్చగాడి పాత్ర

''మన చిత్రంలోని బిచ్చగాడి పాత్రను మీరు వేస్తే బావుంటుంది సార్'' అన్నాడు డైరెక్టర్ ప్రొడ్యూసర్‌తో.

''ఎందుకు?'' అడిగాడు నిర్మాత సాలోచనగా.

''మన చిత్రం రిలీజయిన తరువాత ఎలాగూ మీరు...!'' అనేసి నాలిక్కొరుకున్నాడు డైరెక్టర్.

## దృశ్యం

''నీవు అనవసర దృశ్యాలు షూట్‌చేసి రీల్స్ వేస్ట్ చేసావు. కాబట్టి నీకు రెమ్యూనరేషన్‌లేదు'' అన్నాడు ప్రొడ్యూసర్ కెమెరామెన్‌తో.

''మీరు నా రెమ్యూనరేషన్ ఎగ్గొడతారని తెలిసే కెమెరాలో రీల్ లోడ్ చేయకుండా షూట్ చేసాను'' తాపీగా జవాబిచ్చాడు కెమెరామెన్.

**-రాచకొండ లక్ష్మీనారాయణరావు** (వరంగల్)

## నమ్మకం

''ఇప్పటికి నీవు నేరాలు చేసి ఆరుసార్లు జైలుశిక్ష అనుభవించావు. నీకు సిగ్గు అనిపించడంలేదూ!'' అన్నారు జడ్జి.

''లేదు సార్! ఎవరి నమ్మకాలు వారివి. అయినా ఒకరి సిగ్గుఎగ్గుల సంగతి మరొకరికెందుకో?'' అన్నాడు.

## పొరపాటు


తన కారు పార్ట్స్ దొంగలు ఎత్తుకువెళ్లారని పోలీసులకు ఫోన్ చేసాడు రామనాధం. ''నా కారులో స్టీరింగ్, బ్రేక్‌పెడల్, యాక్సిలేటర్ ఎవరో దొంగిలించారు సార్! మీరు దర్యాప్తు చేసి వారిని పట్టుకోవాలి'' అన్నాడు.

''అలాగే! మీ కారు వివరాలు చెప్పండి.''

కొద్దిసేపటికి మరల ఫోన్ చేసాడు రామనాధం.

''సారీ సార్! నేను పొరపాటున బ్యాక్ సీటులో కూర్చుని ఫోన్ చేసాననుకుంటాను. మీరేం కంగారుపడకండి. అన్ని పార్ట్స్ కారులోనే వున్నాయి'' అన్నాడు.

**- ఎ.ఎల్.సువర్చల** (హైదరాబాద్)




నానాపాట్లూ పడింది. క్లాత్ వేసింది. నేప్‌కిన్‌లూ, స్పూన్లు, ఫోర్క్‌లు, గిన్నెలు రకరకాల యాంగిల్స్‌లో పెట్టి చూసుకుంది. ప్లేట్లో అన్నాన్ని వేళ్లతో తినడమే అలవాటున్న వాళ్ళంతా స్పూనూ, ఫోర్కులతో తినడానికి ప్రయత్నించారు. రఘు అవకాయని ఫోర్క్‌తో తినడానికి తెగ హైరానా పడ్డాడు. రుక్మిణమ్మ తన వంతు ప్రయత్నం చేసింది. స్పూన్‌తో బాగానే తిందిగానీ ఫోర్క్‌ని ఉపయోగించడం ఆమెకి చేతకాలేదు.

''నానమ్మా! నిరుత్సాహపడకు. విజయం సాధించేదాకా ప్రయత్నించు'' ఉత్సాహపరచడానికి ప్రయత్నించాడు రఘు.

జనార్ధన్ కొడుకు రాకని ఆ కుటుంబ సభ్యులు మాత్రమేకాక ఇరుగుపొరుగు వాళ్ళు, బంధువులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జనార్దన్ కుటుంబం పేర్ల మార్పుని వాళ్ళు అప్పటికే విన్నారు. ఐతే వాళ్లెక్కువ ఆసక్తితో చూస్తున్నది మాత్రం అమెరికా కోడలు ఎట్లా వుంటుందనే.

పట్టణానికి తక్కువా, పల్లెకి ఎక్కువా అయిన వేటపాలెంలో రెండేళ్లక్రితం అమెరికా వాళ్ళని దగ్గరగా చూసారు వాళ్ళు. అప్పుడు ఇద్దరు రీసెర్చ్ స్టూడెంట్లు వచ్చి ఇక్కడి వయసు మళ్లినవాళ్ళ అనుభవాలు, వాళ్ల చిన్నతనం, ఉమ్మడి కుటుంబాల గురించి ప్రశ్నలు అడిగి వెళ్లారు.

ఇప్పుడు అతిముఖ్యమైన సంగతి భాష. ఇంగ్లీషే అయినా అమెరికా వాళ్ళ యాస వేరుగా వుంటుంది. సుమ, రఘులు ఇంగ్లీషు ఎంత బాగా మాట్లాడగలిగినా అమెరికా ఇంగ్లీషుని ఫాలో అవగలమా అని సందేహపడ్డారు. ఇక రుక్మిణమ్మ ఐతే ఆ భాషని అసలు అర్థం చేసుకోగలుగుతుందా? ఆమెకి ఒక్క ముక్క కూడా ఇంగ్లీషు రాదు. ''వాళ్ళ యాసని అర్థం చేసుకోవాలంటే జాగ్రత్తగా దాన్ని వినడమే ఏకైక మార్గం. అందుకని టీవీలో వచ్చే అమెరికన్ సినిమాల్ని ఎక్కువగా చూడాలి'' సలహా ఇచ్చింది అరుంధతి. ఆమె ఇంటర్మీడియెట్ ఇంగ్లీషు మీడియంలోనే చదివింది.

రఘు తన స్నేహితుడి దగ్గరనుండి మైఖెల్ జాక్సన్ ఆడియో కేసెట్ పట్టుకొచ్చాడు. దాంతో అమెరికా జంటని ఇంప్రెస్ చేయాలని అతడి తాపత్రయం. పైగా అమ్మకి వెస్ట్రన్ మ్యూజిక్‌ని కూడా పరిచయం చేసినట్లు అవుతుంది.

''అమ్మా! కచేరీ కంటే ఈ మ్యూజిక్కే వింటానికి బావుంటుంది. కొద్దిరోజులు దీన్ని ఎంజాయ్ చేద్దాం'' చెప్పాడు.

వాళ్ళకి ఇంకో సంగతి కూడా జ్ఞాపకం వచ్చింది. అది కట్టూ బొట్టూ గురించి. స్లీవ్‌లెస్ టాప్‌లు వేసుకోవడం అమెరికా ఆడవాళ్ళ అలవాటు. బికినీలతో టెర్రస్ మీదకెక్కి సన్‌బాత్ కూడా చేస్తుంటారు. ఈ సంగతి స్ఫురించగానే వాళ్ళ మనసులు ఏదోగా అయిపోయాయి. 'ఏమైనా మనం అన్నిటికీ సిద్ధంగా వుండాలి' అనుకున్నారు.

రావాల్సిన రోజు వచ్చేసింది. గాల్లోసైతం ఉత్తేజం. ఇంటి పనంతా పెండలాడే పూర్తయింది. ఫ్లోర్ తళతళలాడేట్లు శుభ్రంచేసారు. కుండీల్లో కొత్త మొక్కలు ప్రత్యక్షమయ్యాయి. ఇరుగుపొరుగు, సన్నిహిత బంధువర్గంతో కూడిన ఆహ్వాన సంఘం విశిష్ట అతిధుల్ని ఆహ్వానించడానికి సిద్ధంగా వుంది. అంతా చక్కగా అలంకరించుకున్నారు అతిధుల్ని ఆకట్టుకోవాలని. అక్కడ పాత చొక్కా, పైకి మడిచిన ప్యాంటుతో అతి సామాన్యంగా కన్పిస్తోంది ఒక్క పాలవాడే. మిగిలినవాళ్ళంతా గొప్పగా వేషధారణ చేసుకున్నారు. రుక్మిణమ్మ కూడా తనకెంతో ఇష్టమైన కంచిపట్టుచీర కట్టుకుంది. పనిమనిషి రమణమ్మ సైతం కొత్తచీరతో సింగారించుకునివచ్చింది. హాల్లోంచి మైఖెల్ జాక్సన్ హిట్స్ హోరుతో విన్పిస్తున్నాయి.

కారు వచ్చి ఆగింది. ముందుసీట్లో కూర్చున్న విశ్వేశ్వర్రావు ఇంకా దిగకముందే బ్యాక్ డోర్ తెరుచుకుంది. సన్నగా రివటలా, పొడవుగా వున్న యువకుడు కార్లోంచి బయటకువచ్చాడు. అతటి వంటిపై క్రీమ్ కలర్ లాల్చీ, స్నఫ్‌కలర్ ప్యాంటూ వున్నాయి. నుదుటిపై విభూతి, కుంకుమ కలిపిన బొట్టు వుంది. చాలా సింపుల్‌గా వున్నాడు.

''హరి'' అని అతడ్ని అందరికీ పరిచయం చేసాడు విశ్వేశ్వర్రావు.

అతడు రెండుచేతులూ జోడించి ''నమస్కారం అందరికీ'' అన్నాడు చిరునవ్వుతో.

అందరూ ఇంకా మామూలుస్థితికి రాకముందే ఇంకో షాక్ తిన్నారు. హరికి మల్లే సన్నగా, పొడవుగా, తెల్లగా వున్న యువతి కార్లోంచి దిగింది. ఆమె మెజెంటా సిల్కు చీర కట్టుకునివుంది. మెడలో మంగళసూత్రం. చేతుల నిండుగా గాజులు. నుదుటన తిలకం. సమంగా కత్తిరించిన జుట్టుకి పోనీటెయిల్ లాగా బ్యాండ్‌తో బిగించి వుంది.

''నా భార్య పమేలా. మీరు ప్రమీలా అని పిలవొచ్చు'' అంటూ ఆమెని హరి పరిచయంచేసాడు.

ఆమె రెండు చేతులు జోడించి రుక్మిణమ్మ కాళ్ళకీ, అరుంధతి కాళ్ళకీ నమస్కరించింది. రుక్మిణమ్మతో ''బాగున్నారా నానమ్మా'' అంది తెలుగులోనే. అరుంధతితో ''మిమ్మల్ని కలుసుకున్నందుకు చాలా సంతోషంగా వుంది'' అంది. సుమ

వద్దకి వచ్చి ''నువ్వు...మీరు సుమే కదూ. యామై రైట్'' అంది. సుమ అవునని పమేలా చేతులు పట్టుకుంది సాదరంగా.

అంతా ఇంట్లోకి వెళ్లారు.

భోజనాలవేళ మనవాళ్ళు ఎంతో శ్రద్ధతో జాగ్రత్తగా వండిన అమెరికన్ వంటకాల్ని ముట్టుకోకుండా రుక్మిణమ్మ ఎందుకైనా మంచిదని చేసిపెట్టిన పప్పు, రసం, వంకాయ, పెరుగులతోటి అన్నం ఎంతో ఇష్టంగా తిన్నారు అతిథులు. తమ కోసం పెట్టిన స్పూన్లు, ఫోర్కులు, నేప్‌కిన్‌ల వంకే చూడలేదు. చేతులతో కలుపుకుని వేళ్లతోటే తిన్నారు.

రుక్మిణమ్మ ఇదేమీ పట్టనట్లుగా తన లోకంలో తానుండి ఫ్రూట్‌సలాడ్‌ని ఫోర్కుతో తింటానికి సతమతమవుతోంది. హరి తన ఆసక్తిని దాచుకునే ప్రయత్నం చేయలేదు.

''మనవాళ్ళు వేళ్లతోటే తింటారని అనుకున్నానే'' అంటూనే ఆవకాయబద్దని తీసుకున్నాడు.

''మీరు కూడా లంచ్‌కి సూప్, నూడిల్సే తీసుకుంటారా? పప్పు,రసం, ఖచ్చితంగా వీటితోటే తింటారనుకున్నానే'' అంది ఆశ్చర్యపడుతూ పమేలా.

''మీరంతా నేలమీదే కూర్చుని అరిటాకులో భోజనం చేస్తారని నాన్న చెప్పాడు. నాకు అలా మీతో తినాలని ఎంతగానో కోరిక'' హరి అన్నాడు ఒకింత అసంతృప్తితో.

''వీణ వినడమంటే నాకు చాలా ఇష్టం. మీవద్ద బాలమురళీకృష్ణవిగానీ, చిట్టిబాబువిగానీ కేసెట్లు వున్నాయా?'' అడిగింది పమేలా చుట్టూ వెతుకుతూ.

ఏదీ తామనుకున్న ప్రకారం జరక్కపోతుండడంతో అంతా తెల్లముఖాలేసారు. మైఖెల్‌జాక్సన్, ఎల్టన్‌జాన్, రికీమార్టిన్‌ల గురించి డిస్కస్ చేయాలని రఘు ఎదురుచూస్తుంటే పమేల మాత్రం బాలమురళీకృష్ణ గురించి అడుగుతోంది.

రఘు ఆశ్చర్యం నుంచి తేరుకుని వాళ్ళ ప్రవర్తన ఆకట్టుకోవడంతో ''మీరెప్పుడూ ఇలాగే వుంటారా?'' అనడిగాడు.

కొద్దిసేపు మౌనం. తరువాత ఉన్నట్టుండి హరి పెద్దగా నవ్వాడు.

''లేదు రఘూ! మేమిదంతా కష్టంతో చేస్తున్నాం. అమ్మా నాన్నా పోయిన నెలంతా ఇక్కడ ఎట్లా నడుచుకోవాలో నూరిపోస్తూ వచ్చారు. దాంతో అట్లా ప్రవర్తించడానికే ఇదంతా!'' అన్నాడు.

పమేలా ముఖం ముందు ఎరుపెక్కింది. తరువాత ఆమె కూడా హాయిగా నవ్వేస్తూ ''బ్రదర్! మీ తెలుగు నేర్చుకోవడానికి నేనెంత కష్టపడ్డానో తెలుసా?'' అంది కళ్ళు నులుపుకుంటూ.

మళ్ళీ కొంచెంసేపు నిశ్శబ్దం.

''మేము కూడా మిమ్మల్ని ఆకట్టుకోవాలని ఇదంతా అరేంజ్ చేసాం. నానమ్మకి ఫోర్క్‌తో తినిపించడంలో మాత్రం మేము ఫెయిల్ అయ్యాం'' చెప్పాడు రఘు.

హఠాత్తుగా అంతా ఒకేసారి మాట్లాడ్డం మొదలుపెట్టి నవ్వులు నవ్వుకున్నారు.

పమేలా నవ్వుతూనే ''ఇది చూడండి'' అంటూ చీర చుట్టూ బిగించిన సన్నని బెల్టుని చూపించింది.

''ఇదెక్కడ ఊడిపోతుందో అని ఎంత భయపడ్డానో తెలుసా?'' అంది తనే మళ్ళీ.

రుక్మిణమ్మ ఇంకా ఫోర్క్‌తోటే కుస్తీలు పడుతూ వుంటే ''నానమ్మా! ఆట అయిపోయిందిలేవే'' అంది సుమ.

అంతదాకా పప్పు, రసంతో అన్నం తింటున్న హరి ''ఆ నూడిల్స్ ఇలా వేయండి. ఆ ఫోర్క్‌ని కూడా ఇలా జరపండి'' అన్నాడు.

భోజనాలయ్యాక ''ఇంక ఎవరి అలవాట్లలోకి వాళ్ళు వెళ్లిపోదాం'' అంది పమేలా తమకి కేటాయించిన గదిలోకి పోబోతూ.

''బికినీలు, షార్ట్స్ మాత్రం వేసుకోవద్దమ్మాయ్'' విశ్వేశ్వర్రావు ముందుగానే జాగ్రత్తపడ్డారు.

''భయపడాల్సింది లేదులే మామయ్యా! మాకు నాన్న బాగానే కోచింగ్ ఇచ్చాడులే'' చెప్పి నవ్వుతూ లోనికి వెళ్లాడు హరి.

''అబ్బ... ఎంత రిలీఫ్‌గా వుందో'' అంది పమేలా సౌఖ్యంగా. ఇప్పుడామె ఒంటిమీద చీర లేదు. టీషర్టు, జీన్స్‌లో వుందామె.

''మొత్తానికి పరీక్షలో నెగ్గాం'' అన్నాడు హరి ఆమె నుదుటి మీద ముద్దు పెడుతూ.

గది బయట...

అంతా నవ్వుకుంటున్నారు. కొత్తగా వచ్చిన అతిధి జంట తమకెంతగా నచ్చిందీ పోటీ పడి చెప్పుకుంటున్నారు.


''గొప్పతనమంతా ఆ అమ్మాయిదే. తెలుగు ఎంత బాగా మాట్లాడుతోంది. అలవాటులేని చీరని ఎంతసేపు భరించిందో'' అంది అరుంధతి అమెరికా అమ్మాయిని మెచ్చుకుంటూ.

''భాష ఒక్కటేనా! మన పాదాల్ని తాకి నమస్కరించడం ఎంత సంస్కారముంటే జరుగుతుంది. ఏమైనా జనార్దన్ మంచి కోడల్నే సంపాదించాడు'' మనస్ఫూర్తిగా అంది రుక్మిణమ్మ.

సుమ హాయిగా నిట్టూర్చింది.

★

## ఒలింపిక్స్‌లో హాకీ ప్రవేశం



1908 ఒలింపిక్ క్రీడల్లో హాకీ ప్రవేశపెట్టబడినప్పుడు ఇంగ్లండ్ తొలి హాకీ బంగారు పతకాన్ని సాధించింది. 1928లో ఆమ్‌స్టర్‌డాంలో జరిగిన ఒలింపిక్స్‌లో మొట్టమొదటిసారిగా ఇండియాకు బంగారు పతకం లభించింది.

## అత్యున్నత పర్వతాలు

ప్రపంచంలోని అత్యున్నతమైన ఇరవై పర్వతాలలో పదమూడు హిమాలయాలలో ఉన్నాయి. మిగిలిన ఏడు పర్వతాలు కారకోరం పర్వత శ్రేణిలో ఉన్నాయి. ఈ ఇరవై పర్వతాలను ఒక చివరి నుండి మరో చివరకు చేరిస్తే నూట అరవైమూడు కిలోమీటర్ల మేరకు విస్తరించి వుంటాయి.

## పెద్ద ఫుట్‌బాల్ టోర్నమెంట్

ప్రపంచంలో మిక్కిలి పెద్ద ఫుట్‌బాల్ టోర్నమెంట్ పశ్చిమ యూరప్ నార్వేలో 1986 ఆగస్టున జరిగింది. ఈ టోర్నమెంట్‌లో నార్వే కప్పును గెలుచుకోవడానికి నాలుగు ఖండాలనుండి పందొమ్మిది దేశాలకు చెందిన వెయ్యి జట్లు, పదిహేనువేలమంది బాలురు, ఐదువేలమంది బాలికలు పాల్గొన్నారు. యాభై ఏడు ఫీల్డులలో రెండువేల ఐదువందల పోటీలు జరిగాయి. ఒక వారం రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో క్రీడాకారులకు పద్దెనిమిదివేల డిన్నర్లలో పదివేల డబ్బాల జామ్, యాభైవేల మీటర్ల సాసేజీలు, యాభైవేల రొట్టెలను వినియోగించారు.

- సింధు

